PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 130 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 07 మే 2026

## కల్లూరు మండలంలో రైతు వారోత్సవాలు ఘనంగా




## ధాన్యం తరుగు కోతలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధ్యత వహించాలి




### హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు

# ఆమోదం

- కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్
- ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్
- కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



**న్యూఢిల్లీ,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను మిగతా2లో...



# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచా
- 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి



### అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో

# తడిసిన ధాన్యం

**జయశంకర్ భూపాలపల్లి,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వడ్లు, మొక్కజొన్నలు నీటిపాలయ్యాయి. ప్రభుత్వం వడ్లు , మక్కలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో రైతులు కల్లాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. ఈ క్రమంలో అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. జిల్లాలో సుమారుగా 20.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా మల్హర్,

మిగతా2లో...

### తిరుమలలో పరిపాలనా

# భవన నిర్మాణం

●టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా శోభరాజ్ ●టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు



**తిరుమల,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు అంశాలపై ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు తిరుమలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపనున్నాయి. తిరుమలలోని వరహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధి పనుల కోసం రూ.3.6 కోట్ల నిధులు కేటాయించారు. అలాగే తిరుమలలో పరిపాలన భవనం నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం రూ.4.5 కోట్లతో షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాంస్కృతిక రంగంలో భాగంగా ప్రముఖ మిగతా2లో...

### విజయ్‌కు తమిళ

# గవర్నర్ షాక్

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

**చెన్నై,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):**టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు



ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో మిగతా2లో...



# నేడు బిహార్ కేబినేట్ విస్తరణ

- మంత్రివర్గంలో నితీశ్ తనయుడు నిశాంత్

**పాట్నా,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** బీహార్‌లో ఈనెల 7న గురువారం కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ మిగతా2లో...

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

●రైతులను వంచించిన రేవంత్, రాహుల్ ●రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు ●రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది ●కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం ●బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం ●రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు



**వరంగల్,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మిగతా2లో...

### వైద్యారోగ్య శాఖలో

# 18 వేల ఉద్యోగాల భర్తీ

- నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక
- కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, మిగతా2లో...

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

- ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు: రౌండ్ టేబులు సమావేశంలో కవిత

**హైదరాబాద్,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. మిగతా2లో...



### భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి

# బాధ్యతల స్వీకారం

- గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ

**హైదరాబాద్,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. మిగతా2లో...



# తిరుమలలో పరిపాలనా భవన నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

కళాకారిణి శోభరాజ్‌ను టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా నియమించారు. ఇక సత్యసాయి జిల్లా లేపాక్షిలో కళ్యాణ మండపం నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. టీటీడీ ఉద్యోగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు దర్శనం, లడ్డు కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి పనులపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం ఇచ్చే నిధులను రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెంచుతూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేందుకు తిరుమలలో 51 ప్రాంతాలకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇక వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జూలై 15 వరకు సిఫార్సు లేఖలను స్వీకరించకూడదని టీటీడీ నిర్ణయించింది. అదనంగా ఖమ్మంలో 20 ఎకరాల్లో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో ఆలయ నిర్మాణానికి ఇచ్చిన 20 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకో వడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా 7న విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయ నున్నారు. ఇందు కోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమా రు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏ ర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికే వర్గాలు చెబుతు న్నా రు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడం తో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్ గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

**హైదరాబాద్,మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ పక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు పక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం. నిశాంత్ ప్రస్తుతం ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, నితీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించేందుకు పలు జిల్లాల్లో 'బిహార్ గుడ్‌విల్ యాత్ర' జరుపుతున్నారు. ఆయన గత మే 8న లాంఛనంగా జేడీయూలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఆయనకు సభ్యత్వాన్ని అందజేశారు. కాగా, బిహార్ మంత్రివర్గ విస్తరణలో 27 మందికి చేటు కల్పించనున్నారు. బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నుంచి ఇద్దరు, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎస్పీ నుంచి చెరొకరికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

శివధర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్‌ను భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం


(మొదటి పేజీ తరువాయి)

మహాదేవపూర్, పలిమెల మండలాల్లో వర్షపాతం నమోదయింది. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అర్ధశతాబ్దం సేవలకు ముగింపు గౌడ సంఘానికి దిక్సూచి కోల్పోయాం

**తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ భావోద్వేగ నివాళి**





**మల్లంపల్లి మండల ప్రతినిధి మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి మండల కేంద్రంలోని గౌడ సంఘం సొసైటీకి అర్ధశతాబ్దం పాటు అంకితభావంతో అధ్యక్షుడిగా సేవలందించిన పెరుమండ్ల రామచంద్ర గౌడ్ గారి మరణం గౌడ సమాజానికి తీరని లోటుగా మారింది. గత 50 సంవత్సరాలుగా సొసైటీ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, నిబద్ధత, నాయకత్వం ఎప్పటికీ మర్చిపోలేనివిగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించిన తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "రామచంద్ర గౌడ్ గారు గౌడ సమాజానికి ఒక దిక్సూచి. తన జీవితాన్ని పూర్తిగా సంఘ సేవకే అంకితం చేసి, తరతరాలకు మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం మనందరి బాధ్యత" అని అన్నారు. గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, "అర్ధశతాబ్దం పాటు సంఘాన్ని ముందుకు నడిపించిన నాయకుడు రామచంద్ర గౌడ్. ఇలాంటి అంకితభావం, నిబద్ధత కలిగిన నాయకుడు మరొకరు రావడం చాలా అరుదు. ఆయన మరణం గౌడ సమాజానికి అపూర్వమైన లోటు" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. రామచంద్ర గౌడ్ గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని నాయకులు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, కల్లుగీత కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి కక్కర్ల సాంబయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు వడ్లకొండ రఘుగౌడ్, రాపర్తి ప్రవీణ్ గౌడ్, తూర్పాటి సమ్మయ్య, తూర్పాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో రైతు వారోత్సవాలు ఘనంగా

**● కొర్లగూడెం రైతు వేదికలో ప్రాజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం ● ఐఎన్ఎం, ఐపిఎం పద్ధతులపై రైతులకు అవగాహన ● సహజ వ్యవసాయం, పంట మార్పిడి పై రైతులకు దిశానిర్దేశం ● రైతు సంక్షేమానికి ప్రణాళికాబద్ధ చర్యలు అవసరం...**



**కల్లూరు, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు మండలంలోని కొర్లగూడెం రైతు వేదికలో ప్రాజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర పోషక నిర్వహణ, సమగ్ర పురుగుల నిర్వహణ, పంట మార్పిడి, సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు. శాస్త్రవేత్త సృజన్ రైతులకు ప్రస్తుత కాలానికి అనుగుణంగా పంటల ఎంపిక, పురుగుల నియంత్రణ పద్ధతులపై వివరించారు. ఏఎంసీ చైర్పర్సన్ నీరజ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పంట రుణాలు, సబ్సిడీ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే తక్షణ దీర్ఘకాలిక పంట రుణాల ప్రాముఖ్యతను వివరించారు. రైతు వారోత్సవాలు ద్వారా రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చేరువచేసి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే లక్ష్యమని తెలిపారు కొర్లగూడెం సర్పంచ్ నాగజ్యోతి, డీసీసీబీ ఫీల్డ్ ఆఫీసర్ దీపక్, టీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి రూప, వ్యవసాయ విస్తరణాధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ధాన్యము కొనుగోళ్ల విషయంలో ఎదురవుతున్న సమస్యల గురించి చర్చ



**గంగాధర మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజు గౌరవ అడిషనల్ కలెక్టర్,(రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి , కరీంనగర్ ఆర్డీవో కె. మహేశ్వర్ , డి సి ఎస్ ఓ నర్సింగ రావు, తహసీల్దార్ రజిత మేడం , ఎంపీడీఓ దమ్మని రాము, డి టి సి ఎస్ ఉషా, ఐకెపి ఏ పి ఎం కుమార్, పిఎసిఎస్ ,సీఈఓ లతో మండల పరదిలో గల దాన్యం కొనుగోళ్ళ విషయములో చేపడుతున్న చర్యలపై అలాగే సెంటర్ పరదిలో ఎదురవుతున్న సమస్యలపై కూలంకుశంగా తహసీల్దార్ కార్యాలయంలో చర్చించిన అనంతరం ఏఎంసి మార్కెట్ నందు చేపడుతున్న కొనుగోళ్ల తీరును నేరుగా వెళ్లి పరిశీలించారు.. ఐ కె పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాగిరెడ్డి పూర్ సెంటర్ కు వెళ్లి కొనుగోళ్ల తీరును ఎదురవుతున్న ఇబ్బందులను నేరుగా రైతులను అడిగి తెలుసుకుని సెంటర్లలో కొనుగోలు చేసుకున్న దాన్యాన్ని ఎప్పటికి కప్పడు రైస్ మిల్లు లకు తరలించాలని, వెంటనే ఆన్లైన్ లో రైతుల వివరాలు నమోదు చేయాలని, లారీల సమస్యను ఈ రోజు నుండి అధికమించి వెంటనే సెంటర్ లకు పంపించడం జరుగుటకు ప్రయత్నించడం జరుగునని ఈ రోజు గంగాధర మండలము నకు ఎక్కువ మొత్తంలో లారీలను సమకూర్చి నట్లు తెలియజేసినారు.. అలాగే సెంటర్లో రైతులకు కనీస అవసరాలను అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. అంతకు ముందు ఆర్డీవో, ఉప్పర మల్యాల గ్రామములో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు తెలియజేసారు.

# ఘనంగా మున్నూరు కాపు సంఘ ఆధ్వర్యంలో సత్తు మల్లేష్ జన్మదిన వేడుకలు



**గంగాధర మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు మున్నూరు కాపు సమాజానికి చెందిన ముద్దుబిడ్డ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం కరీంనగర్ , చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి మడ్లపల్లి శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో రామడుగు మండల అధ్యక్షుడు పూదరి తిరుపతి పటేల్, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్, కార్యదర్శి వెంకటరమణ పటేల్ తదితరులు పాల్గొని డా.సత్తు మల్లేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సత్తు మల్లేష్ మున్నూరు కాపు సమాజ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రజలకు జ్ఞాన వనరులు చేరువ చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. సమాజ ఐక్యత,
అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మధు పటేల్, సుగుణాకర్ పటేల్, బండి రఘు పటేల్, సుమ పటేల్, శేఖర్ పటేల్ , వాళు ్య చాలా మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, చొప్పదండి మున్నూరు కాపు సంఘం మండలం ప్రధాన కార్యదర్శి అమీర్ శెట్టి వెంకటేష్, సంఘం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ముప్పిడి సునీల్ పటేల్, కొత్తపెల్లి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ పటేల్, జొన్నల రవికుమార్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# గూడూరి చైతన్యకు డాక్టరేట్ ప్రధానం



**పరకాల, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన గూడూరి చైతన్యకు డాక్టరేట్ పట్టా లభించింది. ఆమె సమర్పించిన "భారతీయ మరియు పాశ్చాత్య సాహిత్య విమర్శలు" అనే అంశంపై పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథాన్ని పరిశీలించిన కేఎల్ యూనివర్సిటీ, విజయవాడ (ఆంధ్రప్రదేశ్) పరీక్షల నియంత్రణ అధికారి ఆమెకు పిహెచ్‌డీ పట్టా ప్రకటించారు. గూడూరి చైతన్య, రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (PHC) ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న బొచ్చు సంపత్ భార్య. ఆమె ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. రాజా అంబేద్కర్ పర్యవేక్షణలో పిహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రస్తుతం గూడూరి చైతన్య హనుమకొండ జిల్లా తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారు. ఆమెకు డాక్టరేట్ లభించిన సందర్భంగా కుటుంబ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు, మిత్రబృందం హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# కాలిన జమాయిల్ చెట్లకు విద్యుత్ సంస్థ నష్టపరిహారం చెల్లించాలి

**● సిపిఐ జిల్లా కార్యదర్శిబి విజయ్ సారథి ● విద్యుత్ సంస్థ నిర్లక్ష్యం వల్ల కాలిన జమాయిల్ చెట్లకు నష్టపరిహారం చెల్లించాలి ● సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారథి, ● ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్.**



**కురవి మే06(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం తిర్మలాపురం గ్రామపరిధిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ కు చెందిన కాలిన జమాయిల్ తోటను విజయ్ సారధితో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, రైతుసంఘం జిల్లాఅధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న సందర్శించి శ్రీనివాస్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమాయిల్ తోట మధ్యలో నుండి వెళ్లిన విద్యుత్తు వైర్లు తెగిపడి రోజులు గడుస్తున్న విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహించడం వలన షార్ట్ సర్క్యూట్ అయి మూడు ఎకరాల లో ఉన్న జమాల్ తోట దగ్ధం కావడం జరిగిందని ఈ..జరిగిన నష్టాన్ని విద్యుత్ అధికారులు భరించాలని డిమాండ్ చేశారు. నిన్న రాత్రి ప్రమాదం జరిగితే విద్యుత్ వైర్ లన్ని చేనులోనే పడి ఉంటే విద్యుత్ శాఖ అధికారులు కనీసం వాటిని పరిశీలించడానికి కూడా రాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. రాత్రిపూట శ్రీనివాస్ 100కు డయల్ చేసినా ఫైర్ అధికారులు కానీ ఇతర అధికారులు కానీ ఉదయం వరకు కూడా జాడ లేకపోవడం ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని దీనిపై జిల్లాకలెక్టర్ సరైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లా వ్యాప్తంగా 41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు

**● జాకారంలో 3.76 కోట్లతో నిర్మించిన 11 కె.వి. ఉప కేంద్రం ప్రారంభంబించిన మంత్రి సీతక్క**



**ములుగుప్రతినిధి (జాకారం)మే 06(పి సి డబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా వ్యాప్తంగా నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ.41 కోట్ల నిధులతో 12 విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ రూ.3.76 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రూ.41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే 3 ఉప కేంద్రాలను వినియోగంలోకి తీసుకురాగా, మరో ఉప కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. మిగిలిన ఉప కేంద్రాలు వివిధ దశల నిర్మాణ పనులలో ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, టీఎస్ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ఈ బిక్షపతి, డీఈ నాగేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో గోవధ నిరోధానికి చర్యలు తీసుకోవాలి



**హైదరాబాద్, మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** బక్రీద్ పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో గోవధ నిరోధానికి తగిన చర్యలు తీసుకోవాలని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగీర్దార్ ఆధ్వర్యంలో ప్రతినిధులు బుధవారం నగర సీపీ విసి సజ్జనార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ మెమోంటోను బహుకరించి సజ్జనార్ ను సత్కరించారు. నగరంలో గోవధ నిరోదక చట్టం సమర్ధవంతంగా అమలయ్యే విధంగా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. గోవధతో తెలంగాణలో వాటి సంతతి తగ్గిపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గో సంరక్షణ సంస్థల ప్రతినిధులు రితీష్ జాగీర్దార్, ప్రవీణ్ పాండ్య, జస్రాజ్ శ్రీమల్, మురళీమనోహర్ పలోడ్, దీపక్ సింగ్, ఎ.బాలక్రిష్ణ, శ్రీకాంత్, బి.నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు ఎక్కడా ఆగకూడదు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు తడిసిన ధాన్యాన్ని తిరస్కరించవద్దు

### టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, మే 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు ఎక్కడా ఆగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు, వర్షాల ప్రభావంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఆ ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడానికి ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ ఎక్కడా ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తడిసిన ధాన్యాన్ని ఎండబెట్టి సమీప పీపీసీ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తగినంత తార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని వినియోగించుకోవాలని అన్నారు.రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, ప్రతి ధాన్య గింజ కొనుగోలు చేయబడుతుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో డిసిఓ శ్రీ మాల, డీఎం సివిల్ సప్లై శ్రీకాంత్, డీఎస్ఓ శ్రీనాథ్, డి ఎం ఓ ప్రవీణ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకొనే ఆపద్బాంధవుడు: మేడిపల్లి సత్యం



**గంగాధర మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాచొప్పదండి నియోజక వర్గం మల్యాల మండలం గొల్లపెల్లి గ్రామానికి చెందిన మోతుకు మహేష్ అనారోగ్యం తో బాధపడుతూ వైద్య ఖర్చులకు డబ్బులు లేవు అని స్థానిక నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి తెలుపగా తక్షణమే వారు స్పందించి నిమ్స్ ఆసుపత్రి హైదరాబాద్ లో చికిత్స నిమిత్తం ఎనిమిది లక్షల రూపాయిలు (8,00,000/-) ఎల్ ఓ సి ని నేడు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన గౌరవ చొప్పదండి శాసన సభ్యులు డా శ్రీ మేడిపల్లి సత్యం .

## ధాన్యము కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో దమ్మని రాము



**గంగాధర మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు ఆచంపల్లి గ్రామంలో ఎంపీడీవో దమ్మని రామ్ , ఈజీఎస్ సైట్ సందర్శించినారు మరియు ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరె తేజశ్రీ రాజశేఖర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.వీరికి మజ్జిగ ప్యాకెట్లు మరియు ఒఆర్ఎస్ అందజేసినారు.

## అసంపూర్తిగా ఉన్న రాళ్లవాగు బ్రిడ్జి పనులు




**ములుగు ప్రతినిధి (బండారుపల్లి)మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలో ములుగు-పరకాల ప్రధాన రహదారిపై బండారుపల్లి గ్రామం వద్ద ఉన్న రాళ్లవాగు వంతెన పనుల జాప్యం స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది.

ఈ వంతెన నిర్మాణం సుమారు మూడేళ్ల క్రితం ప్రారంభమైనప్పటికీ, నేటికీ పూర్తికాకపోవడం మరియు వంతెన ఇరువైపులా పోసిన మట్టి వర్షం పడినప్పుడు వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది అధికారులు సరైన ప్రమాద హెచ్చరిక బోర్డులు లేదా సూచికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా మట్టి అసంపూర్తిగా ఉన్న పనులు ప్రాణాపాయానికి దారితీసేలా ఉన్నాయి. పనులను వేగవంతం చేయడంతో పాటు, తక్షణమే రోడ్డుకు ఇరువైపులా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దేవరకొండ లక్ష్మమ్మ దశ దిశ కార్యక్రమంలో పాల్గొన్న శేఖర్ గౌడ్

**మిర్యాలగూడ మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** దేవరకొండ లక్ష్మమ్మ దశ దిన కర్మ సందర్భంగా ఎట్టేల్లి శ్రీశైలం యాదవ్, ఆర్టీసీ డ్రైవ ర్ గజ్జ యాదయ్య ,దుర్గేష్, నక్కన బోయిన రాములు యాదవ్, కంటెస్టెడ్ యం పి టి సి. కొప్పుల శేఖర్ గౌడ్, పూర్వ ఉప సర్పంచ్ దేవరకొండ లక్ష్మమ్మ కుమారుడు జనార్ధన్ మెకానిక్, శు ద్ధపల్లి ఎంపీటీసీ గ్యార వెంకటయ్య చంటిబాబు పాల్గొన్నారు.



---

# ధాన్యం తరుగు కోతలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధ్యత వహించాలి

### • బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్....






**గంగాధర మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాచొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 'తరుగు' పేరుతో అదనపు ధాన్యం తూకం వేస్తున్న దోపిడీకి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గంగాధర చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు బీజేపీ నాయకులు రాస్తా రోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై నిప్పులు చెరిగారు. నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే 'బి-గ్రేడ్'గా మారుస్తూ, క్వింటాల్‌కు రూ. 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు. చొప్పదండి నియోజకవర్గంలో రైతులను నిలువునా ముంచే కొత్త తరహా దోపిడీకి తెరలేపారని ఆయన ఎద్దేవా చేశారు.ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, దీనివల్ల 17% ఉండాల్సిన తేమ శాతం 11%కి పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాల్‌కు అదనంగా 6 కిలోల ధాన్యాన్ని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎఫ్‌సీఐ నిబంధనల కంటే తాలు తక్కువగా ఉన్నప్పటికీ, అధికార పార్టీ అండతో మిల్లర్లు చెలరేగిపోతున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో ఏ ఒక్క తహసీల్దార్ కూడా కొనుగోలు కేంద్రాలను సందర్శించకపోవడం వెనుక ఉన్న మర్మమేంటని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో సంచికి 5-6 కిలోల తరుగు తీసి రైతులకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు అదే పని చేస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.ఎలాంటి తరుగు కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి.కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను వెంటనే రెట్టింపు చేయాలి.నాణ్యమైన ధాన్యాన్ని బి-గ్రేడ్ కింద కొంటున్న మిల్లర్లపై, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చేయాలి.రైతు ప్రయోజనాలను గాలికొదిలేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో అన్నాడి కృష్ణారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, వైద రామానుజం బీజేపీ జిల్లా కోశాధికారి, పేరుక శ్రవణ్ కుమార్ అసెంబ్లీ కన్వీనర్, దూలం కల్యాణ్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు, కోల అశోక్ మాజీ మండల అధ్యక్షులు, ఎడవల్లి శశిధర్ రెడ్డి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు తూమ్ నారాయణ,సర్పంచులు మల్యాల వినయ్ సాగర్, గుండెల్ని మల్లేశం, గంకిడి చంద్రారెడ్డి, ఉప సర్పంచులు గుండారపు మధు, గాలిపెల్లి శ్రీనివాస్, చంద్రశేఖర్, జిల్లా నాయకులు వినుకొండ నరసింహారెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు ఆకుల మనోహర్, మండల నాయకులు రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్ ,బొమ్మ కంటి రాజిరెడ్డి,గుండె వెంకటేష్ సుద్దాల వంశీకృష్ణారెడ్డి,పృథ్వి గౌడ్, దయ్యాల ప్రణయ్, పుల్కం లక్ష్మణ్, రావుల సత్యనారాయణ, రేగుల భార్గవ్, గరిగంటి సుమన్, సుంకరి అనిల్,వోడ్నాల రాజు, బత్తిని శ్రీధర్,దాసరి ఆంజనేయులు, తుమ్ కరుణాకర్, పలమారి శ్రీనివాస్ ,సర్వ వినోద్, చిందం ఆంజనేయులు దేశెట్టి శ్రీనివాస్, మిట్ట గోపి, వేముల గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

---

# ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లను బేషరతుగా కొనుగోలు చేయాలి

### • సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి





**కురవి మే06(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలతో తడిసిన వడ్లను బేషరతుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. కొరవి మండలంలోని దాన్యపు కొనుగోలు కేంద్రాలను సిపిఐ బృందం సందర్శించి, అకాల వర్షాలతో ఇబ్బందులకు గురైన రైతాంగాన్ని పరామర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో గన్ని బ్యాగులను లారీలను అందుబాటులో ఉంచకపోవడం, సరిపడ టార్పాలిన్ లను అశీదించకపోవడం వలన అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురైనరని, కాంటలు అయిన బస్తాలు తడిసిన వాటిని వెంటనే లారీల్లో తరలించాలని స్వయానా కలెక్టర్ చెప్పిన వాటిని తరలించక పోగా తిరిగి రైతులచే వాటిని ఆరబెట్టించడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. **నీలం వెంకన్న మృతికి ప్రభుత్వం 20 లక్షల ఎక్సగ్రేసియా ఇవ్వాలి** ఇటీవల సూదనపల్లి గ్రామం ధాన్యపు కొనుగోలు కేంద్రశీలో టార్ఫాల్ను కప్పుతున్న హమాలి కార్మికుడు పిడుగుపాటుకు గురై మృతి చెందిన వెంకన్నకు ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలియజేసి, నీలం వెంకన్న కుటుంబానికి 20 లక్షల ఎక్స్రేషియా,వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు . కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరు నాగేశ్వర్రావు, బుర్ర సమ్మయ్య,కన్నె వెంకన్న, పాల్గొన్నారు.

---

# పట్టు వస్త్రలంకరణ చిన్నారులను ఆశీర్వదించిన బక్కయ్య యాదవ్



**మిర్యాలగూడ మే 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుద్ధపల్లి గ్రామానికీ చెందిన సన్నాయిల మంజుల సాంబయ్య కుమారులు కుమార్తె చిరంజీవి మేఘన ప్రశాంత్ ల పట్టువస్త్రలంకరణలో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చింతపల్లి జిపి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా వేడుక ను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శు ద్ధపల్లి ఆదర్శ రైతు ఐ లవ్ యు నా బక్కయ్య యాదవ్ ,శుద్ధపల్లి రాజా ఎంపీటీసీ గ్యార వెంకటయ్య, చిన్నారులను ఆశీర్వదించారు.

# ఆవులను వధించకండి.. చట్టాలను గౌరవించండి..!

### • దేశ సమైక్యత, సమగ్రత కోసం నిషేధాజ్ఞలు ఉల్లంఘించకండి

### • మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు



**కరీంనగర్ టౌన్ మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలోని చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆవులను వధించకూడదని, ప్రభుత్వం నిషేధం విధించినపుడు, నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పుడు నిబంధనలు ఉల్లంఘించ కూడదని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ యావత్తు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. బుధవారం ముఫ్తి ఘియాస్ మాట్లాడుతూ త్వరలో పవిత్ర బక్రీద్ మాసం రాబోవుతుందని, బక్రీద్ మాసంలో ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే పనులు, కార్యక్రమాలతో సమాజంలో నివసించే ఇతర ధర్మం ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని, ఆవిధంగా జీవించాలని మహానీయ మహమ్మద్ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయలకు పెట్టింది పేరని, ఇస్లాంకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు. బక్రీద్ లో పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని కోరారు. బక్రీద్ మాసం దృష్ట్యా గోవులను ఈనెల రోజుల పాటు వార సంతల్లో విక్రయించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గో రక్షకుల ముసుగులో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు విజ్ఞప్తి చేశారు.

# వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి

**జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలి**

**ఓఆర్ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలి**

**ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**మహబూబాబాద్ జిల్లా మే06(పి.సి.డబ్ల్యూ న్యూస్):**వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని,ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ గంగారం , మహబూబాబాద్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు,గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల స్టాక్, సిబ్బంది హాజరు,రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి అందిస్తున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు,ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్, వారిగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వేసవి తీవ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని, ఓ ఆర్ ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు, లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘ పెట్టి గమనిస్తూ ఉండాలని, హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని, షెడ్యూలు ప్రకారం వైద్య సేవలను కొనసాగించాలని అన్నారు.మహబూబాబాద్ మండలం అమనగల్, పర్వతగిరి గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం కొనుగోలు చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని, ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్, చైర్స్ వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, సహకార 151, ఐకెపి 53, మెప్మా1, గిరిజన కార్పొరేషన్ 8, శాఖల ఆధ్వర్యంలో మొత్తం (213) కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు, జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్ల లో రైతులను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 7995050789 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, తహసిల్దార్లు, బాలకిషన్, రాజేశ్వరరావు, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మున్నూరుకాపులు సత్తాచాటాలి

**• తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్**






**హైదరాబాద్, మే06(పి.సి.డబ్ల్యూ న్యూస్):**రాబోయే జీహెచ్ఎంసీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మున్నూరుకాపులు సత్తా చాటాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరిపిన సామాజిక కుల గణన సర్వే నివేదికలో మున్నూరుకాపుల జనాభా లెక్కలు తక్కువగా చూపించారని ఆయన విమర్శించారు. కాచిగూడలో మున్నూరుకాపు సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు టి. రాజ్ కుమార్, మున్నూరుకాపు సంఘం (పటేల్స్) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో సుల్తాన్ బజార్ లోని బీసీ సాధికారత భవన్ లో జరిగిన సంఘం యువజన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో 300 మున్సిపల్ డివిజన్లలో కమిటీలను వేయాలని సూచించారు. ఇందులో మహిళలు, యువకులు అందరికీ ప్రాతినిధ్యం కల్పించాలని పేర్కొన్నారు.. గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం అధ్యక్షుడు విశాల్ పటేల్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, దుర్గాప్రసాద్, కార్తీక్, అఖిల్, సందీప్, వికాస్, హరీష్, ఆకాశ్, సన్నీ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకం

**• కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణుల హర్షం**



**కరీంనగర్ జిల్లా మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పలు రాష్ట్ర కార్పొరేషన్‌లకు చైర్మన్లు, వైస్ చైర్మన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ హౌస్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించింది. ఈ నియామకంపై కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్నూరు కాపు సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేశాయి. మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ కుమారుడైన శ్రీరామ్ చక్రవర్తికి రాజకీయ, సామాజిక రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. విద్యార్హతల పరంగా B.E., LL.B. పూర్తి చేసిన ఆయన వివిధ కీలక పదవుల్లో సేవలందించారు.**కీలక పదవులు నిర్వహించినవి:**మాజీ చైర్మన్, ఏపీ స్టేట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ (20062009) మాజీ జనరల్ సెక్రటరీ, ఏపీసీసీ వైస్ ప్రెసిడెంట్, ఏపీ యువజన కాంగ్రెస్ (20022007) డైరెక్టర్, ఏపీ హౌస్‌ఫెడ్ (20012006) చైర్మన్, మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం, కరీంనగర్ అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం, కరీంనగర్ సభ్యుడు, మున్నూరు కాపు స్టేట్ ఏపెక్స్ కౌన్సిల్ పీసీసీ సభ్యుడు, హుస్నాబాద్ నియోజకవర్గం టీపీసీసీ డిజిటల్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో 37,000 మందికి పైగా సభ్యులను చేర్పించిన క్రియాశీల నాయకుడు బీసీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం సమర్థుడైన నాయకుడిని మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం శుభపరిణామమని కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. విద్యార్థుల కోసం హాస్టల్ నిర్వహణతో పాటు సామాజిక సేవలో చురుకుగా ఉన్న శ్రీరామ్ చక్రవర్తి నియామకంతో విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ లకు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తితో పాటు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టులపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**సీనియర్ జర్నలిస్ట్‌లు కొప్పుల సతీష్, అసోసియేషన్ నాయకులు గండమాల రామకృష్ణ హెచ్చరిక**



**కురవి మే 06(పి.సి.డబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ నాయకులు డా. వీరన్న నాయక్ బీజేపీ నేతతో సెల్ఫీ దిగడం, పూజలో పాల్గొనడంపై పత్రికలో వచ్చిన కథనానికి ఎందుకు పాల్గొనాల్సి వచ్చింది? ప్రభుత్వ విప్ కు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఏం సమాధానం చెప్తారు? నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిశారా? వినతిపత్రం ఇవ్వడానికి కలిశారా? బిజెపిలో చేరడానికా ఆంతర్యం ఏమిటి? ఎందుకు పాల్గొన్నారో స్వంత పార్టీకి సమాధానం చెప్పాల్సిన వీరన్న నాయక్ తమ తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం "జనం వాయిస్" ఇ-పేపర్ అంటూ .., సీనియర్ జర్నలిస్ట్, జిల్లా ప్రతినిధి బేతమల్ల సహాదేవ్ గారిపై కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వీరన్న నాయక్ సోషల్ మీడియాలో చేసిన అనుచిత వ్యాఖ్యలను, తప్పుడు ఆరోపణలను డోర్నకల్ సీనియర్ జర్నలిస్ట్, అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోంది. బుధవారం ఈ మేరకు సీనియర్ జర్నలిస్ట్ కొప్పుల సతీష్, తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గండమాల రామకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం తప్పులను ఎత్తిచూపడం జర్నలిస్టుల బాధ్యత అని, దాన్ని తట్టుకోలేక వ్యక్తిగత దూషణలకు దిగడం వీరన్న నాయక్ అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజకీయాల్లో పార్టీలు వేరైనా, ప్రజా అవసరాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కలవడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, దాన్ని అపహాస్యం చేస్తూ మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యంగా, సహాదేవ్ డబ్బులు అడిగారని వీరన్న నాయక్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధమని, తన తప్పును కప్పిపుచ్చుకోవడానికే జర్నలిస్టుల వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని ధ్వజమెత్తారు. "డబ్బులు శాశ్వతం కాదు, విలువలే శాశ్వతం" అని నీతులు చెబుతున్న నాయకులు, ముందు జర్నలిస్టుల పట్ల గౌరవంగా మెలగడం నేర్చుకోవాలని హితవు పలికారు.**అసోసియేషన్ డిమాండ్లు:** సహాదేవ్ పై చేసిన ఆరోపణలను వీరన్న నాయక్ వెంటనే నిరూపించాలి, లేదంటే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. క్షమాపణ చెప్పని పక్షంలో వీరన్న నాయక్ తీరుకు నిరసనగా త్వరలోనే భారీ ఎత్తున 'దీక్ష' చేపడతామని, పరువు నష్టం దావా కూడా వేస్తామని హెచ్చరించారు. మీడియాపై ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉందని, ఇలాంటి బెదిరింపులకు జర్నలిస్టులు భయపడబోరని సీనియర్ జర్నలిస్ట్ కొప్పుల సతీష్, గండమాల రామకృష్ణ స్పష్టం చేశారు.

# కురుమ సంఘం ప్రతిష్టను దెబ్బతీస్తే ఊరుకునేది లేదు:రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం కురుమ




**హైదరాబాద్,మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి 18 సంవత్సరాలలో పలు ప్రధాన ఆలయాల వద్ద వసతి గృహాలు, ముస్లిం జంగ్ పుల్, వంతెన వద్ద విద్యార్థి వసతి గృహం, ఇలా దాదాపు రెండు వేల కోట్ల రూపాయల ఆస్తులను కూడబెట్టగలిగినట్లు రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, సంఘం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం పేర్కొన్నారు. సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు ఈ మధ్యకాలంలో సామాజిక మాధ్యమాల ద్వారా కురుమ సంఘం ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. కురుమ సంఘం, రాష్ట్రంలోని కురుమల అభ్యున్నతి కోసం తాము ఎంతో పాటుపడుతున్నామని తెలిపారు. ముస్లిం జంగ్ వంతెన వద్ద ఉన్న కురుమ సంఘం భవనాన్ని సంఘానికి చెందిన ఓ నాయకుడు నేలమట్టం చేస్తే కురుమలు ఏ సమావేశం నిర్వహించుకోవాలన్నా నిలువ నీడ లేకుండా పోయిందన్నారు. తాను సొంతంగా 50 లక్షలు అదేవిధంగా సంఘం ద్వారా నిర్వహించిన చీటీల తో 40 లక్షల రూపాయలు వచ్చాయన్నారు. ఆ నిధులతో భవన నిర్మాణం పూర్తి చేసుకోగా ప్రస్తుతం అద్దె లభిస్తుందన్నారు. 2008 సంవత్సరంలో ఆనాటి కురుమ పెద్దలు తనను కురుమ సంఘం అధ్యక్షుడిగా ఉండాలని కోరగా తాను ఎన్నికలలో పోటీ చేసి వచ్చాను తప్ప దొడ్డిదారిన రాలేదన్నారు. అదే విధంగా యాదాద్రి, కొమురవెల్లి లలో దాతల సహకారంతో స్థలాన్ని కొనుగోలు చేసి వసతి గృహాలను నిర్మించినట్లు వివరించారు మన్సూరాబాద్ లో మూడు ఎకరాల 10 గుంటల స్థలంలో 2014 సంవత్సరంలో బిర్లా ఓపెన్ మైండ్ ఓపెన్ మైండ్స్ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు అయితే పాఠశాల భవన నిర్మాణం కోసం నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుల సహకారంతో దాదాపు కోటి రూపాయలకు పైగా భవన నిర్మాణ ఫీజును మినహాయింపు తీసుకోవడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం ఆ భవనం నుంచి ప్రతినెల అద్దె వస్తుందని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి తమకు వసతి గృహం కోసం స్థలము, నిర్మాణ ఖర్చులు కావాలని విజ్ఞప్తి చేయగా ఆయన కోకాపేటలో 10 ఎకరాల స్థలము 10 కోట్ల రూపాయల నిధులను కురుమ గొల్లల కోసం విడుదల చేశారన్నారు. అయితే ఇద్దరు కలిసి కడితే ఇబ్బందులు వస్తాయని అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో చర్చించి కురుమలకు ఐదు ఎకరాలు ఐదు కోట్లు, యాదవులకు 5 ఎకరాలు ఐదు కోట్లు గా విభజించి రెండు భవనాలను నిర్మించినట్లు తెలిపారు. అదే విధంగా కురుమల భవనాన్ని ఇప్పటికే శంకుస్థాపన చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా శంకుస్థాపన జరిపి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఇప్పటివరకు ఏ కులస్తుల భవన నిర్మాణం కూడా పూర్తిచేసే స్థితిలో లేదని, తాము మాత్రం భవనాన్ని నిర్మించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆ భవనంలో విద్యార్థులకు వసతి హాస్టల్ ఏర్పాటు చేయాలని పరిశీలించామని, అదేవిధంగా ఇంజనీరింగ్ కళాశాల, ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని మేధావులతో చర్చిస్తే ఇంత దూరం విద్యార్థులు రావడం కష్టమని అందరు సూచనలు చేశారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో నారాయణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం నిర్మాణం చేస్తే నెలకు 90 లక్షల చొప్పున అద్దె వస్తుందని వచ్చిన అద్దెతో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో కురుమ సంఘం భవనాలు నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసుకునేందుకు నిధులు ఉపయోగించవచ్చని నిర్ణయానికి రావడం జరిగింది అన్నారు. కానీ ఇవన్నీ ఏమీ తెలియని కొందరు సంఘం గురించి రకరకాలుగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. కుల ప్రతిష్టను దిగ జార్చేలా వ్యవహరిస్తే కులజులు ఊరుకోరని తెలిపారు. ఆయా వ్యవహారాలను పూర్తిగా ట్రస్ట్ బోర్డు చూసుకుంటుందని ఎప్పటికప్పుడు ట్రస్టు బోర్డులో లెక్కలు చూస్తారని అయినప్పటికీ ఎవరికైనా అనుమానాలు ఉంటే సంఘం కార్యాలయానికి వస్తే వారికి అన్ని చూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం మాట్లాడుతూ కురుమ సంఘం భవనం లో సమావేశాలు నిర్వహించుకునేందుకు నిలువ నీడలేని పరిస్థితిలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షునిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎగ్గే, మల్లేశం నేడు 2000 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులను పోగు చేయడం అభినందనీయమని తెలిపారు. ఆయన నిక్కచ్చిగా సంఘం అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని కొనియాడారు. కురుమ సంఘం మీడియా కమిటీ చైర్మన్ చీర శ్రీకాంత్ మాట్లాడుతూ కురుమల అభ్యున్నతికి ఎగ్గే,మల్లేశం ఎంతో పాటు పడుతున్నారని కానీ కొందరు కురుమ కులస్తులమని చెబుతూ కురుమల ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కుల ప్రతిష్టను కాపాడాల్సింది పోయి దెబ్బతీసేలా ప్రయత్నిస్తే బాగుండదన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బండారి నారాయణ కొలుపుల నరసింహ తూముకుంట అరుణ్ కుమార్ రెక్కల కొండల రాజ్ కే,శ్రీనివాస్, , టి బాలమని, ఎం,విజయలక్ష్మి, కోటి గీత, మిర్యాల విజయ , కాలే అమర్నాథ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకునిగా

# కొరివి అరుణ్ కుమార్ నియామకం

- పాత కమిటీల రద్దుతో నూతన కమిటీల కసరత్తు ప్రారంభం

**కరీంనగర్ జిల్లా మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ రాష్ట్రవ్యాప్తంగా పునర్వ్యవస్థీకరణ చర్యలను వేగవంతం చేసింది. పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీల నియామక ప్రక్రియను ప్రారంభించిన ఎస్సీ సెల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకునిగా కరీంనగర్ జిల్లా మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి అరుణ్ కుమార్‌ను నియమిస్తూ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ చైర్మన్ రాజేంద్ర పల్ గౌతమ్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకాల మేరకు చేపట్టబడుతున్నాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎస్సీ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డా. కవ్వంపల్లి సత్యనారాయణ పాత కమిటీలను రద్దు చేసి, జిల్లా స్థాయిలో సమర్థ నాయకత్వాన్ని ఎంపిక చేయాలనే లక్ష్యంతో కొత్త కమిటీల నియామక ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు పరిశీలకునిగా కొరివి అరుణ్ కుమార్ నియమితులయ్యారు. పరిశీలకుడిగా కొరివి అరుణ్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ పరిధిలోని జిల్లాలను సందర్శించి,



సంబంధిత డీసీసీ అధ్యక్షుల అనుమతితో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగం, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ సహా వివిధ నాయకత్వ పదవులను ఆశించే అర్హత, ఆసక్తి గల నాయకుల నుండి దరఖాస్తులు, బయోడేటాలను స్వీకరించి, వాటిని సమగ్రంగా పరిశీలించి నివేదిక రూపంలో ఎస్సీ సెల్ చైర్మన్‌కు సమర్పించనున్నారు. పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పారదర్శకత, అర్హత, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఎస్సీ విభాగాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయడం లక్ష్యమని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ ద్వారా చురుకైన నాయకులను ముందుకు తీసుకురావడమే కాకుండా కొత్త నాయకత్వానికి అవకాశాలు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా ఎస్సీ విభాగాల్లో వివిధ పదవులను ఆశిస్తున్న నాయకులు తమ దరఖాస్తులు, బయోడేటాలను పరిశీలకుడైన కొరివి అరుణ్ కుమార్‌కు త్వరలో సమర్పించాలని సూచించారు. తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేసిన కొరివి అరుణ్ కుమార్, ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా నని తెలిపారు. ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్య నారాయణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గోశాలకు వరి గడ్డి అందజేసిన కేతినేని చలపతిరావు

- సండ్ర వెంకటవీరయ్య వివాహ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం



**తల్లాడ, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వివాహ వార్షికోత్సవం సందర్భంగా అంజనాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కేతినేని చలపతిరావు ఖమ్మంలోని గోశాలకు వరి గడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కేతినేని చలపతిరావు మాట్లాడుతూ పశువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పశుసంరక్షణకు తోడ్పాటు అందించవచ్చని, ఇది సమాజానికి ఎంతో మేలుచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ కృష్ణయ్య, రాంబాబు, వెంకటరామారావు, వెంకన్న, కృషయ్య, రామారావు తదితరులు పాల్గొని తమ సహకారం అందించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గోశాల నిర్వాహకులు కేతినేని చలపతిరావుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సమాజ సేవలో ఒక మంచి అడుగుగా నిలిచింది.

# అర్ధరాత్రి వర్షం... అన్నదాతల కన్నీరు!

- కళ్లముందే నీళ్లపాలైన ధాన్యం రైతుల ఆవేదన వెల్లువ





**ములుగు జిల్లా, మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం మండలంమే 5వ తేదీ అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని రైతులపై భారీ దెబ్బ కొట్టింది. కోత పూర్తయి, పొలాల్లో ఎండబెట్టడానికి విస్తరించి ఉంచిన ధాన్యం ఒక్కసారిగా కురిసిన వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో పెద్దఎత్తున తార్పులు కప్పి రక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ, గాలులతో కూడిన వర్షం కారణంగా నీరు లోపలికి చేరి ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం మొలకెత్తే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. నెలల తరబడి కష్టపడి పండించిన పంట కళ్లముందే నీళ్లలో కలిసిపోవడం చూసి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. "ఏం చేయాలో అర్థం కావడం లేదుడ అప్పులు ఎలా తీర్చాలి? కుటుంబాన్ని ఎలా పోషించాలి?" అంటూ రైతులు గుండె ముక్కలయ్యేలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ అకాల వర్షం మరింత భారంగా మారింది. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని కోరుతున్నారు: తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి నష్టపోయిన రైతులకు తగిన పరిహారం ప్రకటించాలి పంట నష్టాన్ని అధికారికంగా అంచనా వేసి ఆర్థిక సహాయం అందించాలిఅకాల వర్షం కారణంగా అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని రైతులకు అండగా నిలవాలని స్థానికులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# అంబర్‌పేట్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం



**అంబర్‌పేట్, మే 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంబర్‌పేట్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కార్యాలయం బుధవారం అంబర్‌పేట్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లైఫ్‌టైమ్ గౌరవ అధ్యక్షుడు కె. వెంకట రమణ రెడ్డి, అధ్యక్షుడు శ్రీధర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ సింగ్, రేణుక, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ముందుండి విజయవంతంగా నిర్వహించారు. అధ్యక్షుడు ఎన్. రమేష్, ప్రధాన కార్యదర్శి ఎస్. రామకాంత్, ఖజాంచి బొగా శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యెల్లంకి కిషోర్ కుమార్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ప్రవీణ్, పాండురంగ స్వామి, తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చిన్న రిటైలర్ల అభివృద్ధి, కెమిస్టుల ఐక్యత మరియు నైతిక ఔషధ వ్యవస్థకు అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ తరపున ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులకు, అతిథులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎండ వేళ ఎంపి 'చల్లని' ఆత్మీయత

- జిల్లా కోర్టులో ఎంపీ రఘురాంరెడ్డి మానవీయ సేవ





**ఖమ్మం ప్రతినిధి, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం గడ్డపై సేవా గుణం మరోసారి మెరిసింది. నిప్పులు చెరుగుతున్న వేసవి ఎండల్లో కోర్టు గడప తొక్కిన కక్షిదారుల దాహార్తిని, ఆకలిని తీరుస్తూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. బుధవారం జిల్లా బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు కోర్టును సందర్శించిన ఆయన, సేవా కార్యక్రమాలతో అందరి హృదయాలను గెలుచుకున్నారు. **న్యాయదేవత ముంగిట మర్యాదపూర్వక కలయిక** తొలుత జిల్లా ప్రధాన న్యాయస్థానానికి చేరుకున్న ఎంపీ రఘురాం రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎంపీని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీ సొసైటీ రూమ్‌ను సందర్శించి, న్యాయవాదుల క్షేమసమాచారాలను అడిగి తెలుసుకున్నారు. చట్టం, న్యాయం పట్ల తనకున్న గౌరవాన్ని ఈ పర్యటన ద్వారా ఆయన చాటిచెప్పారు. **కమ్మని 'పెరుగన్నం'.. కమ్మని జ్ఞాపకం** రామసహాయం కల్పనారెడ్డి జ్ఞాపకార్థం, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 28 నుండి కోర్టు ప్రాంగణంలో కక్షిదారులకు దద్దోజనం, పెరుగన్నం పంపిణీ చేస్తున్నారు. బుధవారం స్వయంగా ఎంపీ వద్దన కార్యక్రమంలో పాల్గొని, సామాన్య ప్రజలకు ఆత్మీయంగా ఆహారాన్ని అందించారు. జూన్ 1వ తేదీ వరకు ఈ నిరంతర సేవ కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. న్యాయం కోసం వచ్చే పేద కక్షిదారుల పట్ల ఆయన చూపిన ఈ శ్రద్ధ, వారి పట్ల ఉన్న బాధ్యతను నిరూపించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్, నిరంజన్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, సెక్రటరీ కొప్పుల రవి, పలువురు మహిళా న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎంపీ చొరవను చూసి న్యాయవాదులు, కక్షిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# బస్టాండ్‌లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



**తల్లాడ, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల కేంద్రంలోని తల్లాడ బస్టాండ్ లో నిత్యం ఒక వారం నుంచి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. బుధవారం మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు తల్లిదండ్రులు ధూపాటి వెంకట రాజు, తులసమ్మ జ్ఞాపకార్థం ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ దాతగా సహకరించడం జరిగింది. సుమారుగా 500 మంది ప్రయానికులకు ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయటం జరిగింది. ఈ సందర్భముగా మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు మాట్లాడుతూ వేసవి కాలం దృశ్య ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అని తల్లాడ బస్టాండ్ కంట్రోలర్ లాలయ్య ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయాలని తీసుకున్న ఈ నిర్ణయం కి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బస్టాండ్ కంట్రోలర్ లాలయ్య, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ర్యాంకులతో 'కృష్ణవేణి' ప్రభంజనం

- జేఈఈ మెయిన్స్ 2026 పేపర్-2లో కృష్ణవేణి విద్యార్థుల హవా
- అభినందించిన కృష్ణవేణి కళాశాల డైరెక్టర్లు



**ఖమ్మం ప్రతినిధి, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జేఈఈ మెయిన్స్ 2026 పేపర్-2, బి.ఆర్కిటెక్చర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఏ.శిశిర్ సాయి-146, ఏ.మోక్షిత సాయి-657, వి.ఎస్.ఎస్ లక్ష్మి-982, వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చారని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వర, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రిజర్వేషన్ కేటగిరి విభాగంలో కె.స్టాన్లీ చరణ్-18, టి.సంతోష్ కుమార్-38, ఏ.మోక్షిత సాయి-42, వి.ఎస్.ఎస్.లక్ష్మి-63, ఎం.సాయి సాత్విక - 849, ఎం. జెస్వంత్సాయి-1152, బి. యోగ్యశ్రీ-1180, టి. భువనసాయి-1217, ఆర్.మేధిని-1349, డి. శ్రావణి-1724, కె.కార్తికేయ-2052, బి. నిండు-2077, బి.సంతోష్-2279, ఏ రాకేష్ -2451, ఎం. వెంకటేశ్వర్లు-2490, ఎం.శ్రీహిత ఉజ్వల-2574 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలపై వృద్ధులపై తురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు

- తొర్రూరు ఎస్సై జి. ఉపేందర్ వెల్లడి.



**తొర్రూరు ప్రతినిధి, మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా తోరూర్ పట్టణంలో మంగళవారంతొర్రూర్ పట్టణానికి చెందిన ఫైండ్ల వెంకటయ్య పై ఇద్దరు వ్యక్తులు అయిన ఓరుగంటి కార్తీక్, ఫైండ్ల సాయి దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించడం జరిగింది అని ఎస్సై జి ఉపేందర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజంలో వృద్ధులు, అమాయకులు, మహిళలపై ఎవరైనా అక్రమంగా లేదా దురుసుగా ప్రవర్తించినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని అన్నారు. ఇటువంటి ఘటనలను ఏమాత్రం సహించబోమని, ప్రజలు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలి తెలిపారు.

# గ్రామ సభకు గైరాజరవుతున్న అధికారులు

- ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి. వెల్లడించిన సర్పంచ్
- ఇంటి ముందు కంపచెట్లను ఇంటి యజమానులే తొలగించాలి
- గ్రామ సభకు ప్రతి ఒక్క గ్రామస్తులు హాజరు కావాలి
- సంతను త్వరగా ఏర్పాటు చేయాలని కోరిన గ్రామస్తులు





**తొర్రూరు ప్రతినిధి, మే 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామపంచాయతీలో సాధారణ గ్రామసభను గ్రామ సర్పంచ్ వి. కవిత బాలకృష్ణ, కార్యదర్శి రబ్బాని బుధవారం ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రతినెల గ్రామసభ ఉంటుందని గ్రామంలో నుండి ప్రతి ఇంటి నుండి ఒకరు గ్రామ సభకు హాజరు కావాల్సిందిగా సర్పంచ్ కవిత బాలకృష్ణ కోరారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్య వెలికి తీసినప్పుడే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. గ్రామస్తులు కొందరు గ్రామంలో విద్యుత్ లైన్లు కిందికి వేలాడుతున్నాయని అలాగే విద్యుత్ స్తంభాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని దీనివల్ల ప్రాణాలు పోయే పరిస్థితి కూడా లేకపోలేదని విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి కొందరు గ్రామస్తులు తీసుకురావడం జరిగింది. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన గ్రామ సర్పంచ్ మొదటి గ్రామ సభకు మాత్రమే విద్యుత్ శాఖ అధికారులు సంబంధించిన విద్యుత్ శాఖ వారు హాజరయ్యారని అప్పటినుండి ఎప్పుడు గ్రామ సభ పెట్టిన విద్యుత్ అధికారులు మాత్రం గైరాజా రైతున్నారని అన్నారు. ఎవరు ఈ గ్రామ సభకు హాజరు కావడం లేదని అలాగే ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు మిగతా ఇలా ఎంతోమంది గ్రామసభ జరిగినప్పుడు పూర్తిస్థాయిలో హాజరు కావలసిన వారందరూ కాకపోవటం సరైన పద్ధతి కాదని ప్రతిసారి గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు ప్రతి అధికారి గ్రామసభలో తప్పనిసరి పాల్గొని రైతులకు, గ్రామస్తులకు కలిగే సమస్యలపై వారు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ఈ గ్రామ సభకు ఆరోగ్యశాఖ వైద్యాధికారిని హాజరయ్యారు. గ్రామస్తులు కొందరు గ్రామంలో సంతను ఏర్పాటు చేస్తామని గత కొద్ది రోజులుగా చెప్తున్నారు తప్ప సంతను ఏర్పాటు చేయడం లేదని వారు దృష్టికి తీసుకుపోగా ఈ నెలలోనే సంతను ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే పాఠశాల నరహరి గోడ ప్రాంతంలో బస్సు షెడ్యూల్ ఏర్పాటు చేస్తామని ఇప్పుడున్న బస్సులు ఆగి స్థానంలో ఎందుకు నీడ లేక ఎవరైనా వ్యాపారస్తులు ఇళ్ళ ముందు నిలబడితే వాళ్ళ వ్యాపారం దెబ్బతింటుందని పేర్కొంటున్నారని దీనికి అనుకూలంగా ఉండే విధంగా బస్సు షెడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని సర్పంచ్ వెల్లడించారు . అలాగే ఈజీఎస్ పనులలో రావాల్సిన డబ్బులు సరిగా రావడం లేదని పోస్ట్ ఆఫీస్ లో ఎన్నో అవకతవకలు జరుగుతున్న విషయాలను గ్రామ కార్యదర్శి దృష్టికి గ్రామస్తుల కొందరు తీసుకురావడం జరిగింది అలాగే మరికొందరికి డబ్బులు రావటం లేదని విషయాన్ని వెల్లడించగా కార్యదర్శి వారికున్న ఆధార్ కార్డు, బ్యాంకులో వారి పేర్లు సరిగా లేకపోవడంతో 13 ,14 మందికి రావాల్సిన డబ్బులు బ్యాంకులోనే ఉండిపోయాయని పేర్లు సరి చేసుకున్నప్పుడే ఆ డబ్బులు విడుదల అవుతాయని గుర్తు చేశారు .మరికొందరు రైతులు చెరువు కట్ట తూము కాలువలు సరిగా లేవని పూడికలు తీస్తే తప్ప నీరు కిందికి వచ్చే అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే రైతుల కోసం హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటుచేసిన రైతు సదస్సులో రైతులు పాల్గొని కొత్తరకం పరికరాలు, వంగడాలు ఎన్నో వాటి ఉపయోగాలు తెలియపరుస్తారని నేడు చివరి రోజు కావడంతో ప్రతి ఒక్క రైతు ఉదయం 6 గంటలకు ఆర్టిసి బస్సు ద్వారా హనుమకొండకు తీసుకెళ్లడం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు ఆసక్తికర రైతులు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. మరోసారి ఏర్పాటుచేసే గ్రామ సభకు మాత్రం ప్రతి ఒక్క గ్రామస్తులు తప్పనిసరి హాజరు కావాల్సి ఉంటుందని వారు అన్నారు. గ్రామంలో ని కొన్ని వీధులలో కంపచెట్లు వేపుగా పెరిగి పాదచారులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్నాయని అలాంటి వాటిని తొలగించాలని పరిస్థితి ఉందని లేనిపక్షంలో జెసిబి ద్వారా వాటిని తొలగిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అలా కాకుండా ఎవరికి వారే వారి గృహాలములు ఉన్న పిచ్చి మొక్కలను కంపచెట్లను తొలగించుకోవాలని గుర్తు చేశారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు త్వరగా వారి గృహాలను పూర్తి చేయాలని కోరారు అవి పూర్తి అయితే తప్ప రెండో విడత ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల పేర్లు ప్రకటించడం జరుగుతుందని ఆలస్యమైతే వచ్చేవారికి ఇబ్బంది కలిగే విధంగా ఉంటుందని గుర్తు చేశారు. మొదటి విడత ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు త్వరగా వారి గృహాలను పూర్తి చేయాలని కోరారు.

# అంబేద్కర్ సెంటర్‌లో ఉచిత మజ్జిగ పంపిణీ

- 4వ రోజు కార్యక్రమం విజయవంతం
- జన్మదిన సందర్భంగా యువ నాయకుడు హేమ కిరణ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం





**కల్లూరు, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంబేద్కర్ సెంటర్‌లో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 4వ రోజు ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రారంభించారు. మజ్జిగ దాతగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోట్రు అర్జున్ రావు వ్యవహరించారు.కల్లూరు టౌన్ యువ నాయకుడు తమ్మిశెట్టి హేమ కిరణ్ తన జన్మదిన సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, పాదచారులు, బాటసారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేసి ఉపశమనం కల్పించారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, 20వ వార్డు కౌన్సిలర్ పుల్లారావు, కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్, దోసపాటి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వేసవిలో ప్రజలకు సహాయపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

# పరకాల కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు

- టౌన్ ప్రెసిడెంట్ ఎంపికపై తీవ్ర విమర్శలు




**పరకాల పిసిడబ్ల్యూ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి:** పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పదవి కన్ఫర్మేషన్ నేపథ్యంలో పార్టీ ఆశావాహుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. స్థానికంగా పార్టీకి సేవలు అందించిన పలువురు నేతలను పక్కనబెట్టి తీసుకున్న ఈ నిర్ణయం పార్టీ అంతర్గత వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో పరకాల మండల ప్రెసిడెంట్ పదవి రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వడం, అలాగే టౌన్ ప్రెసిడెంట్ పదవి ఎస్సీ వర్గానికి కేటాయించడం పార్టీ సమతుల్యతకు నిదర్శనంగా భావించబడింది. అయితే తాజా నియామకంలో రెండు కీలక పదవులను ఒకే వర్గానికి కేటాయించడం వల్ల సామాజిక సమీకరణలు దెబ్బతిన్నాయని నేతలు విమర్శిస్తున్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులు, స్థానిక స్థాయిలో బలమైన నాయకత్వం ఉన్న వారిని పట్టించుకోకపోవడం తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ఈ నిర్ణయం వల్ల పార్టీ కార్యకర్తల్లో నిస్పృహ నెలకొంది. “ఇది సమన్యాయం కాదని, పార్టీ బలోపేతానికి కాకుండా బలహీనతకు దారితీసే చర్య” అని పలువురు అభిప్రాయపడుతున్నారు. పార్టీ ఉన్నత నాయకత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో పార్టీకి తీవ్రమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.
పరకాల కాంగ్రెస్ ఆశావాహులు / అసంతృప్తి వర్గం

# పంట అవశేషాలను కాల్చవద్దు: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి



**ఖమ్మం ప్రతినిధి, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు,ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నా యని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వార్డు సభ్యులు కరుపాకల నరేష్



**రామడుగు మే 06(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రానికి చెందిన నిరుపేద అమ్మాయి అమ్మనాన్న లేని పేద అమ్మాయి ఏర్రాం శీర్షిక పెళ్లి కోసం స్థానిక వార్డు సభ్యులు కరుపాకల నరేష్ ముందుకు వచ్చి సహాయం చేశారు. ఆ కుటుంబ పరిస్థితులు కష్టంగా ఉండటంతో, పెళ్లి ఖర్చులలో భాగంగా పట్టు చీర (సారీ) మరియు 5000 /- ఐదు వేల నగదు సహాయం అందించారు. ఈ సహాయం ద్వారా ఆ కుటుంబానికి కొంత ఉపశమనం కలిగింది. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని ఒక అన్నగా ముందు వచ్చి సహాయాన్ని అందించిన కరుపాకల నరేష్ కి శ్రీలత ధన్యావాదాలు తేలిపారు, ఈ కార్యక్రమంలో లో 11 వార్డు సభ్యులు మామిడి శ్రావణ్ ,విద్యానగర్ యూత్ అధ్యక్షులు నాగరాజు, యూత్ సభ్యులు ఏలగందుల హరీష్, కట్ట భార్గవ్, ఏడవెల్లి సాయి కృష్ణ, మన్నె మధు, చిట్యాల అజయ్, అభి, రాకేష్ పాల్గొనడం జరిగింది.

# పేదల సంక్షేమం, రైతు అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- రైతులకు రుణమాఫీ, మద్దతు ధరలతో అండగా ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి అర్హుడికి గృహ కల్పన లక్ష్యం
- ప్రజల వద్దకే పాలన ప్రజాదర్బార్ ద్వారా సమస్యల పరిష్కారం
- సాదా బైనమా, భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం
- ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి, మే 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పేదల సంక్షేమం, రైతుల అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రజల దీవెనలతో ఏర్పడిన ప్రజాప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో పేద ప్రజలకు అండగా ఉంటూ, పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతు సంక్షేమంలో ఎక్కడ తగ్గకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధికంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించామని అన్నారు.దొరల పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తే, తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, గత పాలకులు వరి వేస్తే ఉరి వేసినట్లే అని బెదిరిస్తే, తమ ప్రభుత్వం పూర్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు చెల్లించామని అన్నారు.రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం భారీ ఎత్తున వడ్లు, మొక్కజొన్న పంట పండినప్పటికీ ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇప్పటికే పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మే నెలాఖరికి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ధరణి కారణంగా వచ్చిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను అర్హత మేరకు త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. రాబోయే 35 రోజులలో సాదా బైనమా దరఖాస్తులు అర్హత మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తుకు గరిష్టంగా మూడు నెలలలో పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.**లబ్ధిదారుల స్పందన:** గువ్వలగూడెం గ్రామంకు చెందిన ఒంగోలు ఉష మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన తాను ఎంతో ఆనందంగా ఉన్నానన్నారు. గత 10 సంవత్సరాల్లో ఇంత మంచి కార్యక్రమం జరగలేదని, ప్రభుత్వం చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిందని తెలిపారు. తమ గ్రామానికి ఇందిరమ్మ పథకం క్రింద 35 ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమని, గతంలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో సంతోషంగా ఉన్నానని, ఇందిరమ్మ ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు. నేలకొండపల్లి లబ్ధిదారు గుడిపూడి నాగమణి మాట్లాడుతూ.. గతంలో ప్రయాణాలకు ఛార్జీలు ఉండేవని, ఇప్పుడు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం లభించడం వల్ల సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పేదలందరికీ అందిస్తూ ఇది నిజంగా పేదల ప్రభుత్వం అని నిరూపించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.



# నితిన్ కొత్త సినిమా మొదలైంది..

యంగ్ హీరో నితిన్ తన కొత్త సినిమాను నేడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందనుంది. హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో ఈ ప్రాజెక్ట్‌ను వైభవంగా మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరయ్యారు.

ఈ సినిమాతో సోము నర్రి అనే కొత్త దర్శకుడు టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. నితిన్ సరసన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించనున్నారు.

ప్రస్తుతం ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ నెల రెండో వారం నుంచి మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. వరుస విజయాలతో జోరుమీదున్న సితార సంస్థ, ఈ చిత్రంతో నితిన్‌కు ఒక మంచి కమర్షియల్ హిట్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. త్వరలోనే సినిమా టైటిల్, ఇతర నటీనటుల పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

# కొత్త జానర్‌లో నారా రోహిత్..

## ఒక పోస్టర్‌తోనే హైప్




రీసెంట్ గా సుందరకాండ సినిమాతో వినోదభరితమైన ప్రదర్శన ఇచ్చిన ఆయన, ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. దీఎ: ాతీఝఋఝఅఆ ాఝఎంప్త్రఎఆ ాతీబఅస్త్రుతీఝజూబ । 6 మీఝఎ 2026 3:12ౡవీ ాష్త్రుతీవ: టాలీవుడ్‌లో కొత్త కాన్సెప్ట్‌లకు ప్రేక్షకుల నుండి వస్తున్న ఆదరణ మధ్య, యంగ్ హీరో రోహిత్ నారా తన కెరీర్‌ను మరింత వైవిధ్యంగా మలుచుకునే దిశగా ముందడుగు వేస్తున్నారు. రీసెంట్ గా సుందరకాండ సినిమాతో వినోదభరితమైన ప్రదర్శన ఇచ్చిన ఆయన, ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఛ=చీ23 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా రోహిత్ కొత్త జానర్‌లో తన సామర్థ్యాన్ని చూపించాలనే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా, డెబ్యూ డైరెక్టర్ చినిమిల్లి మణికుమార్‌తో ఆయన కాంబినేషన్ కుదరడం ఈ ప్రాజెక్ట్‌కు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తోంది. ఈ మూవీ అనౌన్స్‌మెంట్ పోస్టర్ రిలీజైన వెంటనే సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. షౌటింగ్ సూన్ సరికొత్త ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్, సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. సాధారణంగా టీజర్ లేదా ఫస్ట్ లుక్ ద్వారా హైప్ క్రియేట్ చేసే ట్రెండ్ మధ్య, కేవలం ఒక పోస్టర్ ద్వారానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం ఈ టీమ్ స్ట్రాటజీని ప్రత్యేకంగా నిలబెడుతోంది. పోస్టర్‌లో కనిపిస్తున్న కలర్ ఫుల్ డిజైన్ చూస్తుంటే ఇదొక ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ అనే సిగ్నల్స్ ను ఇస్తోంది. దీంతో, కథలో ఎమోషన్‌తో పాటు ఎంటర్టైన్‌మెంట్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఉంటుందని అంచనాలు పెరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను కరణ్ సి ప్రొడక్షన్స్ ాూ్రా బ్యానర్‌పై భరత్ చౌదరి నిర్మిస్తున్నారు. కొత్త డైరెక్టర్ తో సినిమా చేయడం ఒక రిస్క్ అయినప్పటికీ, కంటెంట్‌పై నమ్మకంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్‌లో రీసెంట్ గా కొత్త దర్శకులు వినూత్న కథలతో మంచి విజయాలు సాధిస్తున్న నేపథ్యంలో, కూడా ఆ జాబితాలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రోహిత్ నారా కెరీర్ పరంగా చూస్తే, ఇదొక కీలక మలుపుగా మారవచ్చని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. త్వరలోనే శుభ ముహూర్తంతో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. షూటింగ్ మొదలయ్యాక ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలను వెల్లడించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం టైటిల్ కూడా ఫిక్స్ కాలేదు కాబట్టి, టీమ్ ప్లానింగ్ దశలోనే ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించడం గమనార్హం. మొత్తానికి, ఛ=చీ23 ఒక సాధారణ సినిమా ప్రకటనగా కాకుండా, కంటెంట్ ఆధారంగా హైప్ సృష్టించే కొత్త ట్రెండ్‌కు నాంది పలికే ప్రాజెక్ట్‌గా కనిపిస్తోంది. మరి ఈ సినిమాతో నారా రోహిత్ ఆడియన్స్ ను ఏ మేర ఆకట్టుకుంటారో చూడాలి.

# నేహా శెట్టి అందాల వర్షం..



'డీజే టిల్లు' సినిమాతో యూత్ గుండెల్లో 'రాధిక'గా ముద్ర వేసుకున్న నేహా శెట్టి, తన గ్లామర్‌తో నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. తాజాగా మాల్దీవుల సముద్ర తీరాన వైట్ డ్రెస్‌లో మెరిసిపోతూ కొన్ని క్రేజీ ఫోటోలను షేర్ చేసింది. "కాట్ ఏ వైబ్ బై ది సీ" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, ఆ ఫోటోల్లోని ఆమె స్టైలిష్ లుక్ ఇప్పుడు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి. అవకాశాల కోసం ఎదురుచూస్తున్నా, సోషల్ మీడియాలో మాత్రం నేహా తన క్రేజ్‌ను అస్సలు తగ్గించుకోవడం లేదు. ఆ విశేషాలు చూద్దాం

వేసవి తాపాన్ని తగ్గించడానికి నేహా శెట్టి సముద్ర తీరాన్ని ఎంచుకుంది. ఈ ఫోటో షూట్‌లో ఆమె ధరించిన తెల్లటి డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్టిచ్డ్ అల్మారీ' అనే బ్రాండ్ రూపొందించిన ఈ కస్టమ్ మేడ్ అవుట్‌ఫిట్‌లో నేహా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇక కట్-అవుట్ డిజైన్, కింద వైపు సముద్ర అలల కదలికలను తలపించేలా ఉన్న ఫ్రింజ్డ్ హెమ్ లైన్ ఆమెకు పక్కా రిసార్ట్ వేర్ లుక్‌ను ఇచ్చాయి. ఈ డ్రెస్ నేహా బాడీ లాంగ్వేజ్‌కు సరిగ్గా నప్పింది. 'రాధిక'గా గుర్తింపు.. ఆపై ఒడిదుడుకులు: ఆకాష్ పూరి 'మెహబూబా' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నేహాకు, అసలైన గుర్తింపు ఇచ్చింది మాత్రం సిద్ధు జొన్నలగడ్డ సరసన నటించిన 'డీజే టిల్లు' చిత్రమే. ఇక అందులో రాధిక పాత్ర ఎంత పాపులర్ అయ్యిందో మనందరికీ తెలిసిందే. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా, అవి ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. దీంతో ఈ అమ్మడికి మెల్లగా అవకాశాలు తగ్గాయి. అయితేనేం, సోషల్ మీడియా ద్వారా నిరంతరం ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంటూ తన గ్లామర్ పవర్ చూపిస్తోంది.

నేహా శెట్టికి పవన్ కళ్యాణ్ మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఓజీ'లో ఒక స్పెషల్ సాంగ్ చేసే అవకాశం వచ్చింది. అయితే అక్కడ ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడింది. ఇక సినిమా లెంగ్త్ ఎక్కువ కావడంతో ఎడిటింగ్‌లో నేహా చేసిన స్పెషల్ సాంగ్‌ను చిత్ర యూనిట్ తొలగించాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆ పాటను యూట్యూబ్‌లో విడుదల చేసినప్పటికీ, సినిమాలో ఉంటే వచ్చే ఆ క్రేజ్ మాత్రం రాలేదు. ఇక అయినప్పటికీ నేహా నిరాశ చెందకుండా తన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. సరైన బ్రేక్ కోసం ఎదురుచూపులు: ప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తోంది. తనలోని నటనను, గ్లామర్‌ను ప్రూవ్ చేసుకునే అవకాశం వస్తే మళ్ళీ ఫామ్‌లోకి రావాలని ఆశిస్తోంది. అందుకే ఎప్పటికప్పుడు సరికొత్త ఫోటో షూట్లతో మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక తాజాగా ఆమె పంచుకున్న ఈ బీచ్ ఫోటోలకు నెటిజన్లు "రాధికా.. అదిరిపోయావ్", "బ్యూటిఫుల్ వైబ్" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. గ్లామర్ విషయంలో నేహా శెట్టికి పోటీ ఇచ్చేవారు తక్కువనే చెప్పాలి.

# జన నాయగన్ ఊపిరి పీల్చుకో

దళపతి విజయ్ తమిళనాడు సీఎం పీఠాన్ని దక్కించుకోవడంతో -జన నాయగన్- ఊపిరి పీల్చుకుంటుందా? అష్టదిగ్భందనానికి గురైనా జన నాయగన్ దిగ్భందనాన్ని తొలగించుకుని బయటకు రాబోతుందా? అంటే అవుననే అనాలి. గత కొంతకాలంగా -జన నాయగన్- విడుదల విషయంలో రకరకాల రాజకీయ, న్యాయ పరమైన, సాంకేతిక సమస్యలు ఎదురైన సంగతి తెలిసిందే. తాజాగా స్వయంగా కథానాయకుడే రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి మార్గం సుగమం అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. -జన నాయగన్- సినిమా గత ఏడాదే రిలీజ్ అవ్వాలి. కానీ అందులోని కొన్ని రాజకీయ అంశాలు , డైలాగులు అప్పటి ప్రభుత్వాలకు కంటగింపుగా మారాయనే ప్రచారం జరిగింది. సెన్సార్ బోర్డు దగ్గర నుండి థియేటర్ల కేటాయింపు వరకు సినిమా అడుగడుగునా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. సినిమా పేరులోనే -ప్రజా నాయకుడు- అనే అర్థం ఉండటం అది విజయ్ రాజకీయ ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఉండటంతో అప్పట్లో ఈ చిత్రాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని అభిమానులు ఆరోపించారు. తాజాగా తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేపట్టడం సినిమాకు అతిపెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. సినిమా విడుదలకు కావాల్సిన అనుమతులు, పంపిణీ వ్యవస్థలో ఉండే ఇబ్బందులు అత్యంత వేగంగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశంలో ఉంటాయి. గతంలో ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజాలు కూడా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వారి సినిమాలు సంచలనాలు సృష్టించాయి. తాజాగా విజయ్ విషయంలోనూ అదే పునరావృతమయ్యేలా కనిపిస్తోంది. దీంతో ఈ సినిమా విడుదల తేదీపై కోలీవుడ్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. విజయ్ రాజకీయ విజయానికి గుర్తుగా లేదా ఆయన పాలనలో తీసుకునే కీలక నిర్ణయాలకు అనుగుణంగా ఓ ప్రత్యేకమైన రోజున జన నాయగన్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ చిత్రం ద్వారా ఆయన చెప్పాలనుకున్న సామాజిక సందేశం ఇప్పుడు నేరుగా ప్రజల్లోకి వెళ్తుందని ఇది ఆయన రాజకీయ ప్రయాణానికి కూడా మరింత బలాన్ని ఇస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి కేవలం తమిళనాడులోనే కాకుండా విజయ్‌కున్న గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సినిమాకున్న అడ్డంకులు తొలగిపోవడమే కాకుండా ప్రభుత్వ మద్దతు కూడా పరోక్షంగా ఉండే అవకాశం ఉండటంతో థియేటర్ల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతాయి. -జన నాయగన్- విడుదలైతే ఇదొక సినిమా మాత్రమే అవ్వదు. ఒక నాయకుడి విజయోత్సవంగా మిగిలిపోతుందని ఫ్యాన్స్ సంబర పడుతున్నారు. కోర్టు వివాదంలో ఉన్న ఈ సినిమా అక్కడా వేగంగానే క్లియరెన్స్ తెచ్చుకునే అవకాశం ఉంది. ఇక -జన నాయగన్- చిత్రానికి కాలం కలిసొచ్చిందనే చెప్పాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరైన సమయం వచ్చినప్పుడు విజయం దానంతట అదే వస్తుందనే దానికి ఈ సినిమానే ఉదాహరణ. విజయ్ ముఖ్యమంత్రి కావడంతో ఈ సినిమాకు ఉన్న క్రేజ్ రెట్టింపు అయింది. త్వరలోనే వెండితెరపై -జన నాయగన్- సందడి మొదలు కానుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి రికార్డులను తిరగరాస్తుందో చూడాలి.



# 'మైసా' కీలక షెడ్యూల్ పూర్తి.. గిరిజన యువతిగా రష్మిక!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే చిత్రం 'మైసా'కు సంబంధించి కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం కేరళలో జరిగిన సుదీర్ఘ షెడ్యూల్ తాజాగా ముగిసింది. ఈ విషయాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన టీమ్‌తో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను పోస్ట్ చేసి, ప్రాజెక్ట్ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సినిమాలో రష్మిక మొదటిసారిగా ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. ఇందులోని హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. అక్కడ రోజూ 8 గంటలకు పైగా కఠినమైన శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం పేర్కొంది. 'మైసా' చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు రష్మిక మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తున్నారు. ఇది ఈ ఏడాది జూన్ 19న విడుదల కానుంది. అలాగే విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి' అనే పీరియడ్ డ్రామాలో

